## 6వ రోజు

## లేఖనం: లూకా 10:38-42

## కంఠస్థ వాక్యం: లూకా 10:42

మరియ ఉత్తమమైనదానిని ఏర్పరచుకొనెను,

అది ఆమె యొద్దనుండి తీసివేయబడదని ఆమెతో చెప్పెను.

### 1. వాక్యాన్ని వినండి

లూకా 10:38-42ను నెమ్మదిగా చదవండి.

⇒ మార్త ఏమి చేస్తూ ఉంది, మరియు ఆమె హృదయంలో ఏమి ఆలోచిస్తుంది?

⇒ మరియ మార్తకు భిన్నంగా ఏమి చేస్తూ ఉంది?

⇒ ఏది “అవసరం” అని యేసు చెప్పారు?

### 2. నా దృష్టిని ఆకర్షిస్తున్నది ఏమిటి?

మార్త అనేక విషయాల గురించి ఆందోళన చెందుతూ, కలవరపడుతూ ఉందని యేసు చెప్పారు.

⇒ ప్రస్తుతం యేసు వైపు ఉండాల్సిన నా దృష్టిని మళ్లించే ప్రధానమైన విషయాలు ఏమిటి?

⇒ వీటిలో ఏది నా మనస్సులో లేదా హృదయంలో ఎక్కువ స్థానాన్ని ఆక్రమించి ఉంది?

**3. నేను యేసు మాట వింటున్నానా?**

మరియ యేసు పాదాల దగ్గర కూర్చుని వింటూ ఉంది.

⇒ చివరిసారిగా నేను ఎప్పుడు ప్రశాంతంగా బైబిలు తెరిచి, నిదానించి, దేవుడు నాకు బోధిస్తున్న విషయాలను నిజంగా ఆలకించాను?

⇒ ఇలా ప్రతిరోజూ చేయకుండా నన్ను ఎక్కువగా అడ్డుకుంటున్నది ఏమిటి?

**4. నేను ఏమి ఎంచుకోవాలి?**

మరియ ఉత్తమమైన దానిని ఎంచుకుందని యేసు చెప్పారు.

⇒ దేవునికి, నా రోజులో మిగిలిపోయిన సమయం కాకుండా మంచి సమయం ఇవ్వడానికి నేను తీసుకోవాల్సిన ఒక స్థిరమైన నిర్ణయం ఏమిటి?

**గుర్తుంచుకోవాల్సిన ఒక ప్రశ్న**

⇒ అనేక పనులలో మునిగిపోయి, అత్యంత ముఖ్యమైన వ్యక్తిని (యేసును) నేను కోల్పోతున్నానా?